## రూ. 5.5 లక్షల విలువైన గంజాయి స్వాధీనం



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కిషన్

గిర్మాజీపేట, అక్టోబర్ 26 : ఒడిశా నుంచి వరంగల్ నగరానికి గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని ఇంతేజార్ గంజ్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఏసీపీ బోనాల కిషన్ నిందితుడి వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన గౌరబ్ గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్ ఎదుట రెండు బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతుండగా రైల్వే పోలీసుల సమాచారం మేరకు సీఐ శ్రీనివాస్ తన సిబ్బందిని పంపించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న రెండు బ్యాగుల్లో 5 ప్యాకెట్లలో రూ. 5.5 లక్షల విలువైన 22 కేజీల ఎండు గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న సీఐ శ్రీనివాస్, ఎస్సై కొమురెల్లి, కానిస్టేబుళ్లు శివకృష్ణ, ఎండీ కమ్రొద్దీన్, రాజుతో పాటు ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది రాజశేఖర్, కార్తీక్, రబ్బాని పాల్గొన్నారు.

## చింతగట్టు క్రాస్‌రోడ్డు వద్ద మృతదేహం గుర్తింపు


నయీంనగర్, అక్టోబర్ 29 : కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు మృతదేహాన్ని గుర్తించారు. భీమారం గ్రామం చింతగట్టు క్రాస్‌రోడ్డు వద్ద గుర్తు తెలియని శవం కన్పించడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించారు. ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో సంబంధిత కుటుంబ సభ్యులు 8712685004, 8712685089 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

BUSINESS OFFER

★రూ.4000/- పెట్టుబడితో వెజ్ - నాన్ వెజ్ పచ్చళ్ళు డోర్ టు డోర్ సేల్స్ చేయడం ద్వారా ప్రతి రోజు 1500/- ఆదాయం పొందవచ్చు & (స్టాక్ పాయింట్ కొరకు) జిల్లా డిస్ట్రిబ్యూటర్ కావలెను నెలకు 60 వేలు ఫిక్స్‌డ్ ఆదాయం, పెట్టుబడి 2 లక్షలు, సంప్ర : 9030585133.
KMM-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# విస్తృతంగా వాహనాల తనిఖీ

- ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక పోలీసు బృందాలు
- ప్రధాన రహదారులపై చెక్‌పోస్టుల ఏర్పాటు
- ఆధారాలు లేని నగదు సీజ్..
- జిల్లా గ్రీవెన్స్ మానిటరింగ్ సెల్‌కు అప్పగింత



వరంగల్‌లో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

వరంగల్, అక్టోబర్ 26(నమస్తేతెలంగాణ) : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు వాహన తనిఖీలను విస్తృతం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న నగదు, మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. నగదును జిల్లా గ్రీవెన్స్ మానిటరింగ్ సెల్ వద్ద జమ చేస్తున్నారు. రూ.10 లక్షలకు పైగా లభిస్తే ఇన్‌కమ్ టాక్స్ శాఖకు అప్పగిస్తున్నారు. వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రతిరోజూ వాహన తనిఖీల్లో పోలీసులు ఎలాంటి ఆధారం లేని రూ.లక్షల నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. గురువారం నర్సంపేటలో రూ.3 లక్షల నగదును సీజ్ చేశారు. బుధవారం వరంగల్ పోచమ్మమైదాన్ జంక్షన్ వద్ద ఇంతేజార్‌గంజ్ పోలీసులు రూ.4.66 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. బైక్‌పై వెళ్తున్న షేక్ వాసీం వద్ద ఈ నగదు పట్టుకున్నట్లు వెల్లడించారు. వరంగల్ గోపాలస్వామిగుడి జంక్షన్ వద్ద వాహన తనిఖీల్లో పోలీసులు రూ.90 వేలు స్వాధీనం చేసుకున్నారు. తమకు పట్టుబడిన నగదును పోలీసులు జిల్లా గ్రీవెన్స్ మానిటరింగ్ సెల్‌కు అప్పగించారు. వరంగల్‌లో మూడు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఎంజీఎం సెంటర్ వద్ద, వరంగల్- నర్సంపేట రోడ్డులో జాన్‌పాక, వరంగల్-ఖమ్మం రోడ్డులో ఆర్టీవో కార్యాలయం జంక్షన్ వద్ద ఈ చెక్‌పోస్టులు పని చేస్తున్నాయి. నర్సంపేట పట్టణ శివారులో వరంగల్ రోడ్డుపై ఒక చెక్‌పోస్టు నిర్వహిస్తున్నారు. గురువారం నర్సంపేట- మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఖానాపురం మండలంలోని మంగళవారిపేట వద్ద మరో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు షిఫ్టుల పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపి వాహన తనిఖీలు, చెక్‌పోస్టుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. త్వరలో నర్సంపేట- మల్లంపల్లి రోడ్డుపై నల్లబెల్లి మండలంలోనూ చెక్‌పోస్టు ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు.


నర్సంపేట రూరల్ : స్వాధీనం చేసుకున్న మందు బాటిళ్లను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- రూ.11,930 విలువైన మద్యం స్వాధీనం
- నిర్వాహకుడు ఐలయ్యపై కేసు నమోదు

నర్సంపేట రూరల్, అక్టోబర్ 26 : మండలంలోని బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. మద్యం విక్రయిస్తున్న బెల్ట్‌షాపు యజమాని మిడిమాల ఐలయ్యపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మహేశ్వరం గ్రామానికి చెందిన ఐలయ్య కొంతకాలంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐ రమేశ్, ఎస్సై లవన్‌కుమార్ బెల్ట్‌షాపులపై దాడులు చేశారు. రూ.11,930 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా షాపు నిర్వాహకుడు ఐలయ్యపై కేసు నమోదు చేశారు. తదుపరి చర్యల కోసం నిందితుడిని నర్సంపేట పోలీసులకు అప్పగించారు.

## ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు.. 48 మందిపై కేసు నమోదు

ఖిలావరంగల్ : ఎన్నికల కోడ్‌లో భాగంగా ఖిలావరంగల్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని ఎక్సైజ్ సీఐ బీ చంద్రమోహన్ తెలిపారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నిబంధనలు అతిక్రమించిన 48 మందిపై కేసు నమోదు చేసి 20 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 280 లీటర్ల గుడుంబా, 58 లీటర్ల మద్యం, 54 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే 164 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. అక్రమంగా మద్యం నిల్వ చేస్తే 8712659021 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## 'కేయూ బోధనేతర ఉద్యోగులు సమ్మె చేయొద్దు'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 26 : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' అమలులో ఉన్న దృష్ట్యా కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగులు నిరసన, సమ్మెలు చేయొద్దని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. బోధనేతర ఉద్యోగులు గురువారం విశ్వవిద్యాలయ కార్యాలయాలు, విభాగాలు, పరీక్షల విభాగాన్ని బోధనేతర సంఘాల ఆఫీస్ బేరర్లు మూసివేసిన నేపథ్యంలో ఉత్తర్వులు విడుదల చేశారు. డిసెంబర్ 5వ తేదీ వరకు ఉద్యోగులు ఎటువంటి నిరసనలు, సమ్మెలు కొనసాగించొద్దు అని పేర్కొన్నారు. సంబంధిత డ్రాయింగ్ ఆఫీసర్, నియంత్రణ అధికారులు ఉద్యోగులకు తెలియజేసి ఆఫీసులు, కార్యాలయాలు, విభాగాలు, కళాశాలల రోజువారీ విధులకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి : డీఎంహెచ్‌వో

నల్లబెల్లి, అక్టోబర్ 26 : ప్రజారోగ్యంపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ ఆదేశించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. వైద్యాధికారుల హాజరు రిజిస్టర్‌తో పాటు ఫార్మసీ స్టోర్‌ను పరిశీలించారు. విధులకు హాజరు కాని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నందున వైద్యాధికారులు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారి ఆచార్య ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా

కాజీపేట, అక్టోబర్ 26 : కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన పద్దెనిమిది మందికి జరిమానా, ఒకరికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. కాజీపేట ట్రాఫిక్ సీఐ కే సుజాత గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపిన పందొమ్మిది మందిని పట్టుకున్నామన్నారు. వీరిని కోర్టు కానిస్టేబుల్ కుమార్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్ రావు ఎదుట హాజరు పరిచినట్లు చెప్పారు. పిల్లి శశికుమార్‌కు న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష, మరో పద్దెనిమిది మందికి రూ.26,100 జరిమానా విధించారని తెలిపారు. శశికుమార్‌ను మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించామని చెప్పారు.

## సీజ్ చేసిన రూ 37,01,750 నగదు విడుదల

ఖిలావరంగల్, అక్టోబర్ 26 : వాహనాల తనిఖీల్లో సీజ్ చేసిన రూ. 37,01,750 నగదును విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ బీ సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ ద్వారా రూ.44,75,800 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఇందులో 25 కేసులకు సంబంధించిన రూ.37,01,750 విడుదల చేశామన్నారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో సాధారణ పౌరుల నుంచి సీజ్ చేసిన నగదు, వస్తువులకు సంబంధించిన రశీదులు, ఆధారాలు అందిస్తే 24 గంటల్లోపు విడుదల చేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 9100015737 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : డీసీపీ రవీందర్


లక్నేపల్లిలో నాయకులు, ప్రజలకు సూచనలు చేస్తున్న వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

నర్సంపేట రూరల్, అక్టోబర్ 26 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలో సమస్యాత్మక గ్రామమైన లక్నేపల్లి పోలింగ్ కేంద్రాన్ని డీసీపీ నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్, టౌన్ సీఐ సుంకరి రవికుమార్‌తో కలిసి పరిశీలించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా జరిగేలా అందరూ కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ, ఎన్నికల అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు చరణ్‌రాజ్, శీలం రవి, సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీ పరాచికపు శ్యాంసుందర్, ఉప సర్పంచ్ పరాచికపు సంతోష్ పాల్గొన్నారు.